క్లుప్తంగా

డీసీపీ పర్యటన.. పరిశీలన



ఎల్కతుర్తి : వరంగల్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ.బారీ మండల కేంద్రంలో బుధవారం పర్యటించారు. తొలుత వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. మిల్లర్లు ఎంత మొత్తంలో తరుగు తీస్తున్నారు?, ఇతర పలు విషయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మెల్ కాన్వెంట్ స్కూల్ సమీపంలో జరుగుతున్న సీఎం కప్ మండల క్రీడాపోటీలను సందర్శించారు. విజేతలను అభినందించారు. ఆయన వెంట సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై జక్కుల పరమేష్ ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



ఎల్కతుర్తి : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పోలీసులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి పత్రాలు లేకుండా మర్రిపల్లిగూడెం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లైన ఎరుకలి సాంబయ్య, సల్లాల భిక్షపతిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై వివరించారు.

ఏబీవీపీ నేత దగ్గు వెంకన్న వర్ధంతి



పరకాల : ఏబీవీపీ దివంగత నేత దగ్గు వెంకన్న 32వ వర్ధంతి వేడుకలను ఆ సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శక్తిస్థల్ వద్ద వెంకన్న చిత్రపటానికి బీజేపీ, ఏబీవీపీ, బీజేవైఎం నాయకులతోపాటు ఆయన కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, కౌన్సిలర్లు ఆర్పీ.జయంత్‌లాల్, బెజ్జంకి పూర్ణచారి, నాయకులు కోడెల లింగమూర్తి, భాస్కరాచారి, పావుశెట్టి శ్రీనివాస్, దంచనాల సత్యం, సూర రాజేందర్, కుక్కల విజయ్, కానుగుల గోపీనాథ్, గండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నాగెల్లి రంజిత్, దుబాసి వెంకటస్వామి, సయ్యద్ గాలిబ్, ఏబీవీపీ నగర కార్యదర్శి వావిలాల వెంకటరమణ, నాయకులు భానుప్రసాద్, కక్కు రాజు, అజయ్, సంగీత పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మడికొండ: రోడ్డు ప్రమాదంలో వాహనదారుడికి గాయాలైన సంఘటన మడికొండ చౌరస్తాలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాంపూర్ గ్రామానికి చెందిన అలకుంట రాజు అనే యువకుడు రాంపూర్ నుంచి ద్విచక్ర వాహనంపై మడికొండ వైపు వస్తూ చౌరస్తాలో యూటర్న్ తీసుకుంటుండగా అదుపుతప్పి కింద పడిపోయాడు. దాంతో తీవ్ర గాయాలైన రాజును స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

21న వెలమ సంక్షేమ సంఘం సమావేశం

కాజీపేట అర్బన్: హనుమకొండ హంటర్‌రోడ్డులోని వెలమ సంక్షేమ సంఘం భవనంలో ఈనెల 21వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం 28వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పేరాల మధుసూదన్‌రావు, కాకులమర్రి ప్రవీణ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

వరంగల్: సైబర్ నేరాలపై విద్యార్థులు, యువత, ఉద్యోగులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ సీసీఎస్ సీఐ ఎల్.రమేష్‌కుమార్ అన్నారు. 14వ డివిజన్ సుందరయ్యనగర్ ఏనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామస్తులకు నేరాలపైన బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటితో అదనపు భద్రత లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏనుమాముల ఎస్సైలు పోగుల శ్రీకాంత్, రాజన్‌బాబు, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎట్టకేలకు 'మక్క' కొనుగోళ్లు షురూ

● ఎకరాకు 26 క్వింటాళ్లు మాత్రమే..

శాయంపేట : రైతుల ఆందోళనతో ఎట్టకేలకు మండల కేంద్రంలో మొక్కజొన్న పంట కొనుగోళ్లు బుధవారం ప్రారంభమయ్యాయి. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 10 రోజులు గడచినా మక్కలను పీఏసీఎస్ నిర్వాహకులు కొనుగోలు చేయకపోవడాన్ని, బార్దాన్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ రైతులు మండలంలోని మైలారంలో బార్దాన్ లారీని బుధవారం అడ్డుకుని ఆందోళన చేపట్టారు. దీంతో నిర్వాహకులు దిగివచ్చి బార్దాన్ ఇవ్వడంతోపాటు కొనుగోళ్లు మొదలెట్టారు.
మండలంలో యాసంగిలో మక్కజొన్న పంట 5,704 ఎకరాల్లో సాగైంది. ఇటీవల కురిసిన అకాల వర్షాలతో 1,550 ఎకరాల పంట నష్టం వాటిల్లినట్టు వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి తేల్చారు. ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాకు రూ.1962 మద్దతు ధర చెల్లించి మక్కలు కొనుగోలు చేసేందుకు మండల కేంద్రంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 10 రోజులు గడచిన తర్వాత బుధవారం నిర్వాహకులు కొనుగోళ్లు చేపట్టారు. ఎకరాకు సుమారు 45 క్వింటాళ్ల మక్కజొన్న పంట పండగా ప్రభుత్వం ఎకరాకు కేవలం 26 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలన్న నిబంధన విధించడంతో రైతులు మిగతా పంటను రూ.1500 నుంచి రూ.1700లకు మాత్రమే దళారులకు అమ్మాల్సిన పరిస్థితి చోటు చేసుకుంది. కొందరు రైతులకు ఎకరాకు 50 క్వింటాళ్లకుపైగా మక్కలు పండాయి. వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. మక్కల కొనుగోలు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్లు జారీ చేసినా పీఏసీఎస్ సిబ్బంది ఆన్‌లైన్‌లో పంట నమోదు వివరాలు చూడాలంటూ గన్నీ సంచులు ఇవ్వకుండా రోజుల తరబడి ఇబ్బంది పెట్టారన్న అపవాదు మూటగట్టుకున్నారు.



బార్దాన్ లారీ ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు



కొనుగోలు కేంద్రంలో మక్కలను ఆరబోస్తున్న రైతు

కొనుగోళ్లు చేపట్టక ఇబ్బందులు



స్థానిక మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించి 10 రోజులు గడచినా ఈనెల 16 (మంగళవారం) వరకు కొనుగోళ్లు చేపట్టలేదు. దీంతో ఇబ్బందులు పడ్డాం. వర్షం కురిస్తే మక్కలు తడిచే ప్రమాదం ఉండడంతో రూ.5 వేలు వెచ్చించి టార్పాలిన్ కవర్లు కొనుగోలు చేసుకోగా వాటిని కుక్కలు చింపుతున్నాయి. కొనుగోలు కేంద్రం వద్ద మక్కలకు భద్రత లేదు. బస్తాలు చెదలు పడుతున్నాయి. ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాళ్ల మక్కలు మాత్రమే కొనుగోలు చేయాలనే నిబంధనను ఎత్తివేయాలి. రైతులు తీసుకొచ్చిన మొత్తం మక్కలను, వర్షం కారణంగా రంగు మారిన మక్కలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలి.

– శ్రీరాముల మహేందర్, రైతు

కొనుగోలు కేంద్రంలోనే పడిగాపులు కాస్తున్నాం



వారం రోజులుగా కొనుగోలు కేంద్రంలోనే రేయింబవళ్లు పడిగాపులు కాస్తున్నాం. ఇప్పటికే అకాల వర్షాలతో ఇబ్బంది పడ్డాం. నిర్వాహకులు బుధవారమే మక్కల కాంటా మొదలుపెట్టారు. కొనుగోలు కేంద్రంలో కనీసం తాగునీరు, రాత్రివేళ లైట్లు, తదితర సౌకర్యాలు సైతం ఏర్పాటు చేయలేదు. రైతులకు బార్దాన్ ఇవ్వకుండా రోజుల తరబడి ఇబ్బంది పెట్టారు. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మక్కల రైతుల కష్టాలు తీర్చాలి. రైతులు తీసుకొచ్చిన మక్కలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేయడంతోపాటు కొనుగోలు కేంద్రంలో తాగునీటి, ఇతర మౌలిక వసతులు కల్పించాలి.

– కర్ణకంటి శ్రీనివాస్‌రెడ్డి, రైతు

రైతులపై గండ్ర దంపతుల నిర్లక్ష్యం



భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నేను కాంగ్రెస్‌లో ఉండగా పీఏసీఎస్ చైర్మన్‌గా పని చేసినప్పుడు టీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా నాడు ఎమ్మెల్యే, స్పీకర్‌గా పని చేసిన మధుసూదనాచారి రైతులకు, సొసైటీకి అండగా నిలవడంతో రైతులకు న్యాయం జరిగింది. ఇప్పుడు అందరం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా న్యాయం జరగడం లేదు. ప్రస్తుత పీఏసీఎస్ చైర్మన్ పదవి కోసం రూ.20 లక్షలు ఖర్చు అయ్యాయంటూ వాటిని సంపాదించుకునేందుకు రైతులను ముంచుతున్నాడు.

– దూదిపాల రాజిరెడ్డి, మాజీ చైర్మన్

'కంటివెలుగు'ను వినియోగించుకోండి



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కమలాపూర్ : 18 ఏళ్లకుపైబడ్డ ప్రతిఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ హర్షిణి ప్రియ కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని నేరెళ్ల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో ఆమె మాట్లాడారు. ఈనెల 25 వరకు శిబిరం కొనసాగుతుందని చెప్పారు. కంటి సమస్యలతో సతమతమౌతున్న ప్రతిఒక్కరూ శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. సమస్య తీవ్రతను బట్టి శస్త్రచికిత్స అవసరమైతే ప్రభుత్వమే ఉచితంగా చేయిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దొంగల తిరుపతమ్మ, ఎంపీటీసీ కొండం శ్రీనివాస్, వైద్యురాలు డాక్టర్ రేణుక తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకునేలా 'సఖి' సేవలు



మాట్లాడుతున్న హరిత, సరిత

ఐనవోలు : సమాజంలోని బాధిత మహిళలు, బాలికలను ఆదుకునేలా ×సఖి¤ కేంద్రం సేవలు అందిస్తోందని కేస్ వర్కర్ హరిత, పారా మెడికల్ ఉద్యోగి సరిత తెలిపారు. మండలంలోని పంథిని గ్రామంలో బుధవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో వారు మాట్లాడారు. వివాహితులు, బాలికలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్యల నుంచైనా వారిని కాపాడేందుకు సఖి సేవలు అందిస్తుందని తెలిపారు. పోక్సో, తదితర చట్టాలతోపాటు బాల్య వివాహం, తదితర దురాచారాలపై వివరించారు. లైంగిక వేధింపులు, యాసిడ్ దాడులు, అక్రమ రవాణా, తదితరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రణాళికాయుతంగా పని చేస్తోందని చెప్పారు. బాధిత మహిళలకు సఖి సెంటర్ ద్వారా లభించే సేవలపై అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న సఖి సెంటర్‌లో బాధితులకు కౌన్సెలింగ్, వైద్యసాయం, తాత్కాలిక వసతి, పోలీసు, న్యాయసేవలను ఉచితంగా అందిస్తారని వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 181, 0870-2452112లకు ఫోన్ చేయాలని సూచించారు. సత్వరమే సహాయం అందుతుందని చెప్పారు. సఖి కేంద్రం 24 గంటలూ పని చేస్తుందని, బాధిత మహిళలు ఏ సమయంలోనైనా సఖి కేంద్రాన్ని ఆశ్రయించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మహిళ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కమలాపూర్ : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అనిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో 40 చొప్పున సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పారిశుద్ధ్య పనుల్లో సమర్థత చాటాలి



దామెర : పనులను పరిశీలిస్తున్న ఎంపీఓ



ఎల్కతుర్తి : ముల్కనూర్‌లో..

దామెర : పారిశుద్ధ్య పనులపై పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి సమర్థత చాటాలని ఎంపీఓ నాగరాజు కోరారు. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా మండల కేంద్రంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈనెల 23 వరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని వీధులతోపాటు ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాలని సూచించారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని చెప్పారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, కారోబార్ మాదారపు బొబ్బిలి, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

ఎల్కతుర్తి : ఎల్కతుర్తిలో, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో గ్రామ పంచాయతీ సిబ్బంది పారిల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది పలు వీధులను శుభ్రం చేశారు. చెత్తాచెదారాన్ని, పిచ్చిమొక్కలను తొలగించారు.

కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల ధర్నా



ధర్నా చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

కేయూ క్యాంపస్: తెలంగాణ యూనివర్సిటీల్లోని కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజేషన్ చేయాలని కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకుల సంఘం (కుక్టా) ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కొనసాగుతోంది. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా కుక్టా అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్ మాట్లాడుతూ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను 2015వ సంవత్సరంలో సర్క్యూలర్ రూపంలో తీసుకున్నారని, ఇప్పటివరకు క్రమబద్ధీకరించలేదని వాపోయారు. రాష్ట్రవ్యాపితంగా 12 యూనివర్సిటీల్లో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్న 1335 మందిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. జనరల్ సెక్రటరీ ఆర్‌డీ.ప్రసాద్, బాధ్యులు నాగయ్య, మధుకర్‌రావు, వెంకటగోపినాథ్, గడ్డం కృష్ణ, కవిత, కల్పన, సంగీత్‌కుమార్, శశిధర్, చీకటి శ్రీనివాస్, శ్రీధర్‌రావు, చంద్రశేఖర్, చాడ స్వామి, చందులాల్, ప్రియాంక, నర్సింహరావు, జిత్య, రవికుమార్, సురేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



సీఆర్‌పీఎఫ్ ర్యాలీని ప్రారంభిస్తున్న అతిథులు

హసన్‌పర్తి: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పర్యావరణ రక్షణ, పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సీఆర్‌పీఎఫ్ 58 కమాండెంట్ విద్యాధర్ అన్నారు. నగరంలోని పలివేల్పుల రోడ్డులోని బెటాలియన్ ఆధ్వర్యంలో పర్యావరణ రక్షణ, పరిసరాల పరిశుభ్రతపై బుధవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణవేత్త డాక్టర్ రతన్‌సింగ్‌తో కలిసి ర్యాలీని ప్రారంభించి విద్యాధర్ మాట్లాడారు. పరిసరాల పరిరక్షణ అందరి బాధ్యత అని గుర్తుచేశారు. సీఆర్‌పీఎఫ్ క్యాంప్ నుంచి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ.. దుర్గానగర్, సాయిగణేష్‌కాలనీ, విద్యారణ్యపురి కాలనీ వరకు సాగింది. కార్యక్రమంలో కమాండెంట్లు మణి జి. నాయర్, సుందర్ కుమార్, డిప్యూటీ కమాండెంట్లు సుమ, తులసి, అసిస్టెంట్ కమాండెంట్ దాసరి లక్ష్మి, ఇంటర్నేషనల్ సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జిల్లా దేశిని లక్ష్మీనారాయణ, కార్యదర్శి నన్నసాహెబ్, ట్రై సిటీస్ సైకిల్ రైడర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలి

కాశిబుగ్గ: ఈఎస్ఐ ఆస్పత్రి, డిస్పెన్సరీలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు లేబర్‌కాలనీలోని ఈఎస్ఐ ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద సిబ్బందితో కలిసి బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈఎస్ఐలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి రూ.22,750 మాత్రమే చెల్లిస్తున్నారని వాపోయారు. అలాగే, 23 సెలవులు మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పుల రవి, నజీర్, బాలరాజ్, జాంగిర్, రేవతి, సౌమ్య, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రోత్సహించేందుకే 'సీఎం కప్'



పరకాల : బహుమతులు అందజేస్తున్న అనిత



కమలాపూర్‌లో..



ఐనవోలులో..



దామెరలో..



ఎల్కతుర్తిలో..

● మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ

పరకాల : విద్యార్థులను, యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తోందని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని క్రీడామైదానంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన జట్లకు మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత రామకృష్ణ బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహద పడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ టి.స్వర్ణలత, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామి, ఎంపీడీఓ ఇంద్రాసేనారెడ్డి, సీఐ పుల్యాల కిషన్, ఏంఈఓ రమాదేవి, కౌన్సిలర్ ఏకు రాజు, మున్సిపల్ శానిటేషన్ అధికారి గంజి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కమలాపూర్ : మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, ఎంపీడీఓ పల్లవి, ఎస్సై సతీష్ చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అంకతి సాంబయ్య, మాట్ల రవీందర్, ఐనుగాల కిరణ్మయి విజయ్‌కుమార్, ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం సంపత్, ఏపీఓ రమేష్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఇందిర, పీఈటీలు రాజు, దస్రు, కృష్ణమూర్తి, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ముగిశాయి. కబడ్డీలో ఐనవోలు టీం ప్రథమ, గర్మిళ్లపెల్లి టీం ద్వితీయ స్థానాల్లో నిలవగా ఖో–ఖో విభాగంలో ఒంటిమామిడిపల్లి టీం ప్రథమ, కక్కిరాలపల్లి టీం ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. వాలీబాల్ విభాగంలో పంథిని టీం ప్రథమ, వెంకటాపూర్ టీం ద్వితీయ స్థానంలో, 100 మీటర్ల పరుగు పందెంలో పంథిని గ్రామానికి చెందిన హరినాథ్, భరద్వాజ్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. 400 మీటర్ల పరుగు పందెంలో ఐనవోలుకు చెందిన శ్రవణ్, రమేష్ ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మార్నేని మధుమతి, ఎంపీడీఓ వెంకటరమణ మాట్లాడారు. అన్ని విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన టీంలు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు బహూకరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, డీటీ రమేష్, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండల కేంద్రంలో విజేతలకు ఎంపీపీ కాగితాల శంకర్ మెడల్స్, సర్టిఫికెట్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పోలం కృపాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండు రాము, దళితబంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, ఎంపీఓ కుసుమ నాగరాజు, ఏఎస్సై రాజు, పీఈటీలు కమలాకర్, రజిత, నాయకులు దామెరుప్పుల శంకర్, దుబాసి రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ఎల్కతుర్తిలో విజేతలుగా నిలిచిన గోపాల్‌పూర్ చెందిన మూడు జట్లకు రూ.5 వేలు చొప్పున ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కదారి రాజు నగదు పురస్కారం అందజేసి మాట్లాడారు. భీమదేవరపల్లిలో గెలుపొందిన జట్లకు ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు షీల్డ్‌తోపాటు పురస్కారం అందజేశారు. కార్యక్రమాల్లో తహశీల్దార్లు గుజ్జుల రవీందర్‌రెడ్డి, కిషన్, ఎంపీడీఓలు తూర్పాటి సునీత, భాస్కర్, కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, ఎంపీపీలు మేకల స్వప్న, జక్కుల అనిత, జెడ్పీటీసీ వంగ రవీందర్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, ఎంఈఓ ఈసరి రవీందర్, పీఈటీ బాలమురళీకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులకు రక్షణ కల్పించాలి



మాట్లాడుతున్న చల్లా శ్రీనివాస్

కాజీపేట అర్బన్: మహిళా హక్కులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చల్లా శ్రీనివాస్ కోరారు. హనుమకొండ హంటర్‌రోడ్డులోని న్యూశాయంపేటలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ ఆధ్వర్యంలో సమత ఎడ్యుకేషనల్ సొసైటీ ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రాజకీయ విజ్ఞాన తరగతులకు బుధవారం ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. 18వ శతాబ్దంలో ఏర్పాటు చేసిన మహిళా చట్టాలే నేటికీ చలామణి అవుతున్నాయని, కాలానుగుణంగా రూపొందించిన మహిళా చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. బాల్య వివాహాలు, శిశు విక్రయాలు, లైంగిక వేధింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టాలను కఠినంగా అమలు చేసి మహిళలకు న్యాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు సైదమ్మ, సుకన్య, జ్యోతి, పుష్ప, రాగసుధ, సంధ్య, విమల, తదితరులు పాల్గొన్నారు.

నేడు రామ సురేందర్ సంస్మరణ సభ

కాశిబుగ్గ: వరంగల్ 35వ డివిజన్ ఏసీరెడ్డినగర్‌లోని సీపీఎం కార్యాలయంలో గురువారం జరగనున్న రామ సురేందర్ 22వ సంస్మరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల పిలుపునిచ్చారు. ఈమేరకు సంస్మరణ సభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాములు, సీపీఎం నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.